క్లుప్తంగా

తిరుమలేశుని సన్నిధిలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, కొఠారు రామచంద్రరావు

దెందులూరు: తిరుమల తిరుపతి దేవస్థానంలో సోమవారం దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి స్వామివారిని దర్శించుకున్నారు. దెందులూరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నానని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, హస్తకళ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం. సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పర్వతనేని నరేంద్ర, పర్వతనేని నాని, నాయకులు వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్వినియోగమైన పంచాయతీ నిధులను రాబట్టాలి



మాట్లాడుతున్న కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు

దెందులూరు: దెందులూరు గ్రామ పంచాయతీలో దుర్వినియోగమైన నిధులు రూ.1.9 కోట్లు రికవరీపై జిల్లా అధికారు ల వైఖరి ప్రశ్నార్థకంగా ఉందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు అన్నారు. సోమవారం దెందులూరులో వారు మాట్లాడుతూ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినందుకు సర్పంచ్ తోట ఏసమ్మకు చెక్ పవర్ రద్దు చేశారని, దుర్వినియోగమైన సొమ్ము రికవరీకి ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలు ప్రజలకు వెల్లడించాలన్నారు. రూ.1.9 కోట్లు రికవరీ చేసేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, రాష్ట్ర అధికారులను కలుస్తామని ఏసుబాబు, మేరిరాజు అన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



యూటీఎఫ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: యూటీఎఫ్ క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆవిష్కరించారు. పెదవేగి ఎంఈఓ బుద్ధావ్యాస్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సీ.వెంకటరమణ, కోశాధికారి ఎం.లక్ష్మినారాయణ, కన్వీనర్ ఎం.లక్ష్మణరావు, సహ అధ్యక్షుడు కే.నాగరాజు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు యూటీఎఫ్ సంఘ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికీ అక్షింతలు పంపిణీ



పాతూరులో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమడోలు: సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరు గ్రామంలో అయోధ్య రాముల వారి అక్షింతలు పంపిణీ కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. మామిడిపల్లి కృష్ణకుమారి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి అయోధ్య నుంచి గ్రామానికి వచ్చిన అక్షింతలకు పూజలు చేసి వాటిని పంపిణీ చేసారు. ఈనెల 22న అయోధ్య రామ విగ్రహ ప్రతిష్ఠ రోజు సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి వాటిని ప్రతి ఒక్కరూ పూజ చేసిన అక్షింతలను తల మీద వేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెజ్జు ధర్మారావు, వెజ్జు హరి ప్రభాకరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలి

గణపవరం: ఉపాధ్యాయ సంఘాల సభ్యులు హక్కులతో పాటు విద్యాభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలని బావాయిపాలెం జెడ్పీ హెచ్ఎం కె.హరనాథ్ కోరారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఎస్‌టీయూ రూపొందించిన క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేవీఎస్ మల్లేశ్వరరావు, అదనపు కార్యదర్శి సంకు ఏసుబాబు, మండల శాఖ అధ్యక్షుడు కొట్టే రామాంజనేయులు, కార్యదర్శి భూషణ్ కుమార్, గంధం వినయ్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పెదపాడు: జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీని కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



ఉంగుటూరు: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి

గణపవరం: నూతన సంవత్సర వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఉంగుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు క్యాంపు కార్యాలయంలో నాలుగు మండలాల నుంచి పార్టీ నాయకులు వచ్చి మండల వైఎస్సార్ సీపీ బాధ్యులు, ఎమ్మెల్యే సోదరులు పుప్పాల చినబాబు, కన్నబాబు, కార్తీకతోపాటు పార్టీ ముఖ్య నాయకులకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వాసుబాబు అందుబాటులో లేకపోవడంతో పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులను కలిసి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు కేకు కోసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గణపవరం, నిడమర్రు మండల పార్టీ కన్వీనర్లు సంకు సత్యకుమార్, దండు రాము, బువ్వనపల్లి సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కన్వీనర్ సంకు నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సంకు శ్రీను, మండల ఉపాధ్యక్షుడు సమయం వీరరాఘవులు, నాయకులు పాల్గొన్నారు.

గణపవరం మండల పరిషత్ కార్యాలయంలో

గణపవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అర్ధవరం రాము కేక్ కోసి ప్రజాప్రతినిధులకు, అధికారులకు, వైఎస్సార్ సీపీ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ దండు రాము, ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంఈవో పుచ్చల శేషు, మండల ఏవో యర్రంశెట్టి ప్రసాద్, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వేడుకలలో పాల్గొని, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పెదపాడు: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో, హిందూ దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేసారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెదపాడు మండల అధ్యక్షురాలు బత్తుల రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్అప్పన ప్రసాద్ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ డైరక్టరు గేదెల సూర్యప్రకాష్ జిల్లాలోని పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఉంగుటూరు మండలంలో సందడి

ఉంగుటూరు: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరులో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి తన నివాసంలో కేకును కట్ చేసి వేడుక నిర్వహించారు. సర్పంచులు మిద్దే సత్యవతి, వస్కకుమార్‌రాజ, ఎంపీటీసీ సభ్యులు ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి సూర్యనారాయణ, పలు గ్రామాల ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ఎంపీపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉంగుటూరు మండల వైఎస్సార్ సీపీ సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు. కైకరంలో వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి ఇంటి వద్ద నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు, అధికార్లు పాల్గొన్నారు. చేబ్రోలులో సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు ఇంటివద్ద నిర్వహించిన వేడుకల్లో గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు. కేకులు కట్ చేసి పంచారు. అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

శ్రీరామవరంలో..

దెందులూరు: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శ్రీరామవరంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని కేక్‌ను కట్ చేశారు. తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ భీమరాజు, ఎంఈఓ ఎవీఎస్‌వీ ప్రసాద్, కే. అన్నమ్మ, ఏపీఓ దశరథరామ్‌జీ, అన్ని శాఖల మండల అధికారుల సమక్షంలో శ్రీరామవరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామాల్లో అన్ని ఇళ్ళ వద్ద వివిధ రంగులతో నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలికేలా ఆకట్టుకునేలా ముగ్గులు వేశారు. చర్చిలు, ఆలయాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. పోతునూరులో ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత ఆలయంలో పూజలు నిర్వహించారు.



దెందులూరు: శ్రీరామవరంలో నూతన సంవత్సర వేడుకలో నాయకులు



గణపవరం: ఎంపీపీ అర్ధవరం రాముకు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్‌లు



గణపవరం: ఎమ్మెల్యే వాసుబాబు కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

నెలాఖరులోగా రోడ్ల నిర్మాణం పూర్తి

గణపవరం: ఉంగుటూరు నియోజకవర్గంలో ప్రధాన రోడ్ల నిర్మాణం ఈనెలాఖరులోగా పూర్తి చేస్తామని, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రూ.21 కోట్ల వ్యయంతో కొత్త రోడ్ల నిర్మాణం ప్రారంభమైందన్నారు. గణపవరం మండలం అర్ధవరం, పాందువ్వ రోడ్డు, వల్లూరు, వీరేశ్వరపురం రోడ్ల నిర్మాణానికి రూ.2.85 కోట్లు మంజూరయ్యాయన్నారు. పిప్పర– భీమవరం వయా గరగపర్రు రోడ్డును గణపవరం మండల పరిధిలో నిర్మించేందుకు రూ.4కోట్లు, ఉంగుటూరు మండలం నారాయణపురం– ఉండి రోడ్డును రాచూరు నుంచి, సరిపల్లె శివారు వరకూ నిర్మించడానికి రూ.7.5 కోట్లు, చేబ్రోలు– దేవులపల్లి రోడ్డు నిర్మాణానికి రూ. 3కోట్లు మంజూరయ్యాయన్నారు. నిడమర్రు మండలం బువ్వనపల్లి నుంచి అడవికొలను రోడ్డు, భీమడోలు మండలం గుండుగొలను– ఆగడాలలంక రోడ్డును మల్లవరం వరకూ నిర్మించడానికి రూ.3 కోట్లు మంజూరైనట్టు తెలిపారు. ఆయా రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, తొలుత రోడ్డు పక్కన, మార్జిన్లలోని మట్టిని తొలగించే పనులు చేపట్టామని, ఈనెలాఖరులోగా సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. నియోజక వర్గంలోని మండలాల్లో 76 గ్రామ సచివాలయాలు, 76 ఆర్‌బీకేలు, 65 వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. ఈనెల 12న బువ్వనపల్లిలోని సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

నేడు అంతర విశ్వవిద్యాలయం మహిళా క్రికెట్ జట్టు ఎంపిక

దెందులూరు: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి పరిధిలోని ఐదు జిల్లాల్లోని కళాశాలల్లోని మహిళా క్రికెట్ క్రీడాకారుల జట్టును ఎంపిక చేయనున్నట్టు దెందులూరు మండలం గోపన్నపాలెంలోని సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నత్తానియేల్ అన్నా రు. సోమవారం స్థానిక వ్యాయామ కళాశాలలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ కోయంబత్తూర్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ మహిళా క్రికెట్ పోటీలకు 21 మందితో కూడిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జట్టును మంగళవారం ఉదయం ఎంపిక చేస్తామని తెలిపారు.

అభివృద్ధే ధ్యేయంగా కృషి



పుష్పగుచ్ఛం అందించించి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : నూతన సంవత్సరంలో అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. నూతన సంవత్సరం వేడుకలు సోమవారం రాత్రి పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్ సీపీ నేతలు, అబ్బయ్యచౌదరిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాట్నాలకుంటలోని రాట్నాలమ్మతల్లి దేవస్థాన సిబ్బంది ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గాన్ని 2024లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని, కష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. 2024లో మరో మారు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరమని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొఠారు రామచంద్రరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారు పుస్తకాలు, పెన్నులు, బొకేలు, పండ్లు అందించారు. భారీ కేక్‌కు కట్ చేయించి స్వీట్లు తినిపించారు. అధికారులకు, నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబుతో కలిసి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తాంజనేయస్వామి ఆలయంలో అన్నసమారాధన

పెదవేగి : భక్తాంజనేయునికి అఖండ దీపారాధనతో భక్తులు నూతన సంవత్సరం విశేష పూజలు చేసారు. వేగివాడలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో జనవరి 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

రేపటి నుంచి ప్రజా ఆశీర్వాద యాత్ర

ఏలూరు రూరల్: ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఏలూరు రూరల్ గ్రామాల్లో ఆశీర్వాదయాత్ర నిర్వహిస్తారని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు తెలిపారు. యాత్రపై సోమవారం తన కార్యాలయంలో పలు గ్రామాల నాయకులతో చర్చించారు. 3వ తేదీ సాయంత్రం 3 గంటలకు పైడిచింతపాడు నుంచి పాదయాత్ర ప్రారంభమౌతుందన్నారు. గ్రామంలో నిర్వహించే రాష్ట్ర వడ్డి కుల కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ పదవీ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని చెప్పారు. అనంతరం ప్రత్తికోళ్లలంకకు చేరి గడపగడపకు తిరిగి ప్రజలను కలుసుకుని పల్లెనిద్ర చేస్తారన్నారు. 4న ఉదయం కొక్కిరాయిలంక మీదుగా గుడివాకలంక చేరి రాత్రికి అక్కడే సేద తీరుతారని, 5న ఉదయం మాదవాపురం, కోటేశ్వరదుర్గాపురం, తిమ్మారావుగూడెం మీదుగా చాటపర్రుకు చేరకుని పల్లె నిద్ర చేస్తారని వివరించారు. 6న చాటపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని, 8న ఉదయం బాబూఖాన్‌గూడెం మీదుగా జాలిపూడి వరకు పాదయాత్ర చేసి పల్లెనిద్ర చేస్తారని తెలిపారు. 9న ఉదయం నుంచి సాయంత్రం వరకు కాట్లంపూడి, మాదేపల్లి మీదగా శ్రీపర్రు వరకు పాదయాత్ర నిర్వహిస్తారని తెలిపారు.

ఆపస్ కృషి అభినందనీయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల్లో జాతీయ భావాలు పెంచడానికి కృషి చేస్తున్న ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) కార్యకర్తలను జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ అభినందించారు. సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆపస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాలు



కర్ణాటక శాస్త్రీయ సంగీత విభావరి నిర్వహిస్తున్న జయలక్ష్మి రామచంద్రన్ శిష్యులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి నిత్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నగరానికి చెందిన హరి శ్రీనివాస శాస్త్రి సీతా దర్శనం అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. నగరానికి చెందిన ఎ.జయలక్ష్మి రామచంద్రన్ శిష్య బృందం కర్ణాటక శాస్త్రీయ సంగీత విభావరి నిర్వహించారు. నగరానికి చెందిన సంస్కృతి సంగీత సభ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత విభావరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ట్రస్టీలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

భీమా కోరెగావ్ విజయోత్సవం



పూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): భీమా కోరెగావ్ విజయోత్సవ దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ సెంటర్లోని పూలే దంపతుల విగ్రహాల వద్ద రాష్ట్ర దళిత మహాసభ ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఎస్సీ సర్పంచ్‌ల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మెండెం సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిడికెడు ఆత్మ గౌరవం కోసం మహారాష్ట్రలోని పూనే సమీపంలోని భీమా కోరెగావ్ వద్ద 500 మంది మహర్లు వీరోచితంగా పోరాడి 28 వేల మంది పీష్వా సైన్యంను తుదముట్టించిన రోజు 1818 జనవరి 1 అని, బానిసత్వంపై ఆత్మగౌరవ విజయోత్సం సాధించిన రోజని గుర్తుచేశారు. నాటి యుద్ధ వీరులకు జోహార్లర్పించారు. తొలుత పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కనికెళ్ల మురళీ కృష్ణ, మత్తే బాబి, నూకపెయ్యి సుధీర్, ఎరికిపాటి విజయ్, జైభీమ్ పార్టీ అధ్యక్షుడు దానియేలు, దేవరకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో సంబరాలు



భీమడోలు: ఆర్‌సీఎం చర్చిలో దివ్య పూజాబలి సమర్పిస్తున్న ఫాదర్ రవి, విచారణకర్త షింటోలు

పెదవేగి/భీమడోలు : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అన్ని గ్రామాల్లో ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నడిపల్లి ఆర్‌సీఎం చర్చ్‌లో స్థానిక విచారణ గురువు రాచూరి బాలస్వామి, ఫాదర్ బాలస్వామి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. న్యాయంపల్లిలో మరియ తల్లి దివ్య మాతృత్వ మహోత్సవం సందర్భంగా దివ్య బలి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పెనుమాక జ్ఞానేషు, సెయింట్ అలోసియస్ సుపీరియర్ సిస్టర్ మేరీ గ్రేస్ విచారణ పరిధిలోని ఉపదేశులు, విశ్వాసులు పాల్గొన్నారు. విజయరాయిలో కథోలిక సంఘం, బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భీమడోలు మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులను సంబంధిత కార్యకర్తలు, నాయకులు, ఉద్యోగులు కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లు అందించారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, ఎంఈవోలు ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్‌కుమార్‌లు, వివిధ శాఖల ఉన్నతాధికారులను టీచర్లు, ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛాలను, బొకేలను, మొక్కలను అందించారు. కేక్‌లు కట్ చేసారు. భీమడోలు సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌ను టీచర్లు, ఉద్యోగులు, సచివాలయం, వలంటీర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భీమడోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కనమాల రామయ్య, ఎంపీడీవో పద్మావతిదేవి యూటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఎంఈవో కార్యాలయంలో పీఆర్‌టీయూ, యూటీఎఫ్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌లను ఎంఈవోలు ఈ.శ్రీనివాసరావు, ఏ.భాస్కర్‌కుమార్ కట్ చేసారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు మండే సుధాకర్, బాలభాస్కర్, ఎం.శరీన్, బాలిన సత్యనారాయణ, రెడ్డియ్య, ఆపరేటర్ సుమలత పాల్గొన్నారు.



భీమడోలు: సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఉపాధ్యాయులు



పెదవేగి: వాక్యోపదేశం చేస్తున్న న్యాయంపల్లి విచారణ గురువు బాలస్వామి

దేవునిపై భయం, భక్తి కలిగి జీవించాలి

భీమడోలు: నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం కొత్త ఆలోచనలతో, దేవునిపై భయం, భక్తిని కలిగి జీవించాలని భీమడోలు విచారణ కర్త ఫాదర్ షింటో అన్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, సూరప్పగూడెం, కోడూరుపాడు, కొల్లేరులోని ఆర్‌సీఎం, సీఎస్ఐ, బైబిల్ మిషన్, రక్షణ సైన్యం, పెంతోకోస్తు, ఏసుక్రీస్తు ప్రార్థన మందిరాల్లో ఆదివారం రాత్రి నుంచి న్యూ ఇయర్ రోజైన సోమవారం తెల్లవారు జాము వరకు ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. భీమడోలు ఆర్‌సీఎం చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ దేవుడు మంచి ఆరోగ్యాన్ని అందించాలని కోరారు. తొలుత ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రెవరెండ్ ఫాదర్ రవి దివ్యపూజా బలిను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రార్థన రూపంలో దేవునితో మాట్లాడాలని, గొప్ప సంకల్పంతో విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. విచారణ కర్త షింటో , సహాయక గురువ జోషి పలువురు గురువులచే కేక్ కట్ చేయించారు. యువత, క్రైస్తవ విశ్వాసులు బాణసంచా కాల్చుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విశ్వాసులంతా మోకాళ్లపై ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో డీపాల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ నెల్సన్, ఫాదర్ టోని, విన్సెంట్ డీపాల్ సొసైటీ సభ్యులు, మరియ దళ సభ్యులు, కన్యస్త్రీలు, జీసస్‌యూత్, భక్తులు పాల్గొన్నారు.

కల్కి అవతారంలో జనార్ధన స్వామి



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అగ్రహారంలోని శ్రీ భూ, నీళా సమేత శ్రీ జనార్ధన స్వామి కల్కి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు చేశారు. రాత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
దెందులూరు, ఉంగుటూరు
9912220559
90102 23729
63097 62918
Office mail : tpgadvt@gmail.com